తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 15-05-2025 పేజీ :-20

# రూ.10కోట్ల విలువగల నగలతో బంగారం షాపు యజమాని పరార్

## ప్రగతినగర్‌లో ఘటన.. ఆందోళనలో బాధితులు




దుండిగల్, మే 14 : ఓ బంగారం దుకాణం యజమాని ఘరానా మోసానికి పాల్పడిన సం ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లో చేతన్ జ్యువెలరీ పేరుతో గత 15 ఏండ్ల నుంచి నితీశ్ జైన్ అనే వ్యక్తి బంగారం దుకాణం నిర్వహిస్తున్నాడు. ప్రగతినగర్‌తోపాటు కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో చేతన్ జ్యువెలరీ పేరుతో మరో దుకాణం నిర్వహిస్తున్నాడు. ఎన్నో ఏండ్లుగా జ్యువెలరీ వ్యాపారం చేస్తూ ఆకర్షణీయమైన స్కీములతో ప్రజల వద్ద

మిగతా 2లో

# రూ.20లక్షల కల్తీ మద్యం పట్టివేత



నగరంలో మరోసారి పెద్దఎత్తున నకిలీ మద్యం మాఫియా బట్టబయలైంది. ఖరీదైన మద్యం సీసాల్లో కల్తీ మద్యం నింపి విందులు, వినోదాలకు సరఫరా చేస్తున్న ఓ ముఠా గుట్టును శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. శంషాబాద్ ఈఎస్ కృష్ణప్రియ కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఖరీదైన మద్యం బాటిళ్లలో కల్తీ మద్యం నింపి, మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకు విక్రయిస్తుంటారు. ముఖ్యంగా ఈవెంట్లు, ఫామ్‌హౌస్‌లు, ఫంక్షన్‌హాల్స్‌లో జరిగే విందులకు ఈ కల్తీ మద్యాన్ని సరఫరా చేస్తుంటారు. ఇందులో భాగంగానే రాజేంద్రనగర్ కాటేదాన్ ప్రాంతంలో జరుగుతున్న ఓ ఫంక్షన్‌కు ఈ ముఠా మద్యం సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుని, బుధవారం కారులో బ్లాక్ లేబుల్ మద్యం బాటిళ్లను తరలించారు.

# డీఎస్పీ ఇంట్లో బుల్లెట్లు ఎక్కడివి?

**కొనసాగుతున్న దర్యాప్తు**

డీఎస్పీ పార్థసారథి ఇంట్లో లభ్యమైన బుల్లెట్ల వ్యవహారంపై హయత్‌నగర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డీఎస్పీ తన ఇంట్లో వాటిని ఎందుకు దాచిపెట్టాడు అనే విషయంపై స్పష్టత రావాలంటే ఆయనే నోరు విప్పాల్సి ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. సూర్యాపేట డీఎస్పీగా పని చేస్తున్న పార్థసారథి, సూర్యాపేట్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు ఓ దవాఖానకు సంబంధించిన సెటిల్‌మెంట్ విషయంలో రూ.16లక్షలు లంచం డిమాండ్ చేసి ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఇరువురిని ఏసీబీ ఇప్పటికే అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో హయత్‌నగర్‌లోని డీఎస్పీ ఇంట్లో ఏసీబీ మంగళవారం సోదాలు నిర్వహించగా.. వివిధ రకాలైన అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించాయి. వాటితోపాటు అక్రమంగా ఇంట్లో దాచిపెట్టిన 21 లైవ్ రౌండ్లు, 69 ఖాళీ కాట్రిడ్జ్‌లు, కాట్రిడ్జ్‌ల స్టాండ్‌ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.



# కొనుగోళ్లు.. ఇంకెన్నాళ్లు?

రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు

తూకం చేయరు.. కొనుగోలు పూర్తి కాదు..

రోడ్డుపై పంటను కాపాడుకోవడంలో పాట్లు అకాల వర్షాలతో అపార నష్టం

రైసు మిల్లులకు ధాన్యం తరలింపులోనూ జాప్యం

2లో

# సిబిల్ స్కోర్ తో రాజీవ్ యువ వికాస్ కు సంబంధం లేదు



**బొంరాస్ పేట్ మే 14 ప్రజాజ్యోతి:** బొంరాస్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చింది. నీపై ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక సిబిల్ స్కోర్ ను బ్యాంకులు పరిగణలో తీసుకోవడం లేదు దీనిపై ప్రక్షాలు దృష్ ప్రచారం చేయడం సరికాదు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుంది. అభ్యర్థులు ధైర్యంగా ఉండండి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**పరిగి, మే 14 : (ప్రజాజ్యోతి) :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు మెంబర్ అక్బర్ హుస్సేన్ నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ కి స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణా, ఎక్బాల్ హుసైన్, అస్గర్ హుసైన్, అన్వర్ సేట్, సర్వర్ హుసైన్, నసీబుర్ రెహ్మాన్, ఆరీఫ్ హుసైన్, అంజద్ హుసైన్, అజహర్ హుసైన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు.. ఇంకెన్నాళ్లు?

**కొడంగల్, మే 14 ప్రజాజ్యోతి:** మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఈ నెల 2న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కాగా.. వరి పంటను అమ్ముకోవచ్చని రైతులు సంతోషించారు. కానీ పంట కోతల తరువాత రోడ్డుపై ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రం వద్ద 10 రోజులకుపైగా పడిగాపులు కాసినా అమ్మకాలు పూర్తి కావడం లేదని అన్నదాతలు తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి ఏనాడూ వరుసగా తూకం వేసిన పాపాన పోలేదని, కూలీలు అందుబాటులో లేక పంట చాలా వరకు రోడ్డుపైనే ఉండే పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు.

# రూ.10కోట్ల విలువగల నగలతో బంగారం షాపు యజమాని పరార్

పెద్ద మొత్తంలోనే వసూలు చేసినట్లు తెలుస్తున్నది. అదే సమయంలో నగలు కుదువబెట్టుకుని వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడు. ఈ క్రమంలో చేతన్ జ్యువెలరీ యజమాని నితీశ్ జైన్ గత వారం రోజుల నుంచి షాప్ మూసివేసి సుమారు రూ.10కోట్ల విలువ గల బంగారు నగలతోపాటు స్కీముల పేరుతో వసూ లు చేసిన నగదుతో పరారైనట్లు సమాచారం. దీంతో దుకాణంలో నగలు తాకట్టు పెట్టిన ప్రజ లు ప్రతిరోజూ జ్యువెలరీ దుకాణం ఓపెన్ చేస్తాడేమోనని వచ్చిపోతూ అతడికి ఫోన్ చేస్తుండేవారు. ఎంత చేసినా స్పందించకపోవడంతో కష్టమర్లు ఆందోళన చెందుతున్నారు. అయితే ఇదే విషయంపై బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్‌ను వివరణ కోరగా.. చేతన్ జ్యువెలరీ దుకాణంపై పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపా రు. ఎవరైనా బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

## అదనపు కట్నం వేధింపులు.. వివాహిత ఆత్మహత్య

**హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు**

మన్సురాబాద్, మే 14 : అదనపు క ట్నం తేవాలంటూ అత్తవారి ఇంటి నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేని ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. అదనపు కట్నం కోసం అత్తింటివారే చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతురాలి తం డ్రి కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా, నాయుడుపేట, కేవీఆర్ నగర్‌కు చెందిన కట్ట వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. నాలుగేండ్ల కిందట తన కూతురు జాస్మిన్(28)ను పెండెం రాజశేఖర్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశాడు. ప్రస్తుతం పెండెం రాజశేఖర్ తన భార్య జాస్మిన్‌తోపాటు కుటుంబ సభ్యులతో కలిసి ఎల్బీనగర్ శివపురికాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా, వివాహం సమయంలో రూ.25లక్షల నగదు, 20 తులాల బంగారం కట్నంగా ఇచ్చారు. అయినప్పటికీ పెండెం రాజశేఖర్ కుటుంబసభ్యుల ధన దాహం తీరలేదు. పెళ్లయిన ఆరు నెలల నుంచే అదనపు కట్నం కోసం జాస్మిన్ భర్త పెండెం రాజశేఖర్, మరిది నగేశ్, ఆడబిడ్డ భార్గవి, అత్త సరిత, ఆడబిడ్డ భర్త రాధాకృష్ణ వేధించగారు. అదనపు కట్నం తేవాలంటూ జాస్మిన్‌ను పలుమార్లు వారి తల్లిదండ్రుల వద్దకు పంపా రు. ఖమ్మంలో జాస్మిన్ తండ్రి పేరిట ఉన్న ఇంటిని రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేశారు. పెండెం రాజశేఖర్ కుటుంబసభ్యుల డిమాండ్లను అంగీకరించకపోవడంతో ఈనెల 13వ తేదీన సాయంత్రం 5:30 గంటల సమయంలో జాస్మిన్‌ను తీవ్రంగా కొట్టి ఉరివేసి హత్య చేశారని, మృతురాలి తండ్రి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారంటూ పోలీసులకు తెలిపారు. జాస్మిన్ ఒంటిపై గాయా లు ఉన్నాయని, విచారణ జరిపి జాస్మిన్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు మృతురాలి తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

## రూ.20లక్షల కల్తీ మద్యం పట్టివేత

సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తన బృందంతో కలిసి నిందితులను పట్టుకుని విచారించగా.. నకిలీ మద్యం గుట్టు రట్టైంది. దీంతో నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.20లక్షల విలువజేసే బ్లాక్‌లేబుల్ 72 మద్యం బాటిళ్లు, కారు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, నకిలీ మద్యం పట్టుకున్న డీటీఎఫ్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐశ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది ఫారూఖుద్దీన్, గణేశ్, నెహ్రూ, సాయి శంకర్‌లను ఆబ్కారీ ఈడీ షానవాజ్ ఖాసిమ్, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణ ప్రియలు అభినందించారు. ఎంఆర్‌పీ ధర కంటే తకువ ధరలకు మద్యం విక్రయిస్తున్నారంటే అనుమానించాలని శంషాబాద్ ఈఎస్ కృష్ణప్రియ సూచించారు. మిలిటరీ క్యాంటీన్‌లు మినహా మద్యం ధరలను ఇతరులెవ్వరూ ఎంఆర్‌పీ కంటే తక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉండదని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరలకు విక్రయిస్తున్నారం టే అవి కచ్చితంగా నకిలీ మద్యం అయి ఉంటుందని, అలాంటి వారిపై ఆబ్కారీ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**ఏపిఎంసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,**



శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన వడ్ల శేఖర్ మరణించడం జరిగింది,గ్రామస్తులు ద్వారా విషయాన్ని తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, అలాగే పాంబండ గ్రామానికి చెందిన తాటికొండ శివమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి నగదు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సుక్క శీను,భాస్కర్ రెడ్డి,శివుడు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గరుడ ప్రసాదానికి భారీ స్పందన



**అందోలు, (ప్రజా జ్యోతి):** ఆందోలులోని శ్రీ భూనీలా సమేత రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన గరుడ ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భక్తుల నుండి భారీ స్పందన వచ్చింది. సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు కొంగుబంగారంగా మారిన గరుడ ప్రసాదాన్ని స్వీకరించడానికి ఆందాలు పురంలో కొలువై ఉన్న శ్రీ భునీలా సమేత రంగనాథ స్వామి ఆలయానికి దంపతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రంగనాథ స్వామి ఆలయంలో ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే ఈ గరుడ ప్రసాద పంపిణీ కార్యక్రమం సంతాన సాఫల్యానికి ఎంతో ప్రఖ్యాతిగాంచినది. ఈ కారణం చేత సంతానం కోరుకునే దంపతులు ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివస్తారు. రంగనాథ స్వామి ఆలయంలో రెండవ రోజు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కార్యక్రమానికి తరలివచ్చిన దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందజేశారు. గరుడ ప్రసాదం పంపిణీ సందర్భంగా వేద పండితులు అనాదిగా వస్తున్న ఆచారాన్ని, గరుడ ప్రసాద విశిష్టతను భక్తులకు వివరించి చెప్పారు. భారీగా తరలివచ్చిన భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ పూలే సేవా సమితి

**కల్హేర్. 14.మే. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా పలు మండలాలు గ్రామాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం శాలువా మరియు గజపూలమాల తో డాక్టర్ గారిని సన్మానించి కేక్ కట్ చేయించి శాసన సభ్యుల కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ చిస్తి నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి జి వినోద్ కుమార్ లు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆసుపత్రి ప్రారంభం హర్షించదగ్గ శుభ పరిణామం

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**మహోనియా ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**యాచారం, మే 14 (ప్రజాజ్యోతి):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి ఎప్పుడు ముందుండాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మన్నెగూడ లో మహోనియా ఆసుపత్రిని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ భాస్కర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అనారోగ్యంతో ఉండి చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన వారికి తక్కువ ధరలకు నాణ్యమైన వైద్య సేవల్ని అందుబాటులోకి తెచ్చేలా ఆసుపత్రిని ప్రారంభించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. రోగులకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ రోగుల కోసం ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. రోగుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరలకు అన్ని రకాల వైద్య సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మిద్దె రమేష్, తదితరులతోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# బీమా రంగంలో అడుగు పెట్టిన అపోలో 24/7

**శేరిలింగంపల్లి,మే (ప్రజాజ్యోతి):** నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత మందికి అందించాలన్న లక్ష్యంతో బీమా రంగంలో అడుగు పెట్టామని అపోలో హెల్త్‌కో సీఈఓ మాధివనన్ బాలకృష్ణన్ తెలిపారు. ఈ మేరకు బంజారా హిల్స్ లో ఉన్న తాజ్ కృష్ణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపోలో హెల్త్‌కోకు చెందిన అపోలో 24ు7 ఇప్పుడు ఇన్సూరెన్స్ రంగంలో కూడా సేవలు అందించనుందని చెప్పారు. త్వరలోనే హెల్త్, లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులోకి రానున్నాయన్నారు. అపోలో హెల్త్‌కో వినియోగదారుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకమైన ఇన్సూరెన్స్ ప్లాన్లు అందించడమే అపోలో 24ు7 లక్ష్యమన్నారు. కంపెనీకి ఉన్న డేటా, కస్టమర్ల ఆరోగ్యంపై అవగాహన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పెట్టుబడులు దీన్ని మరింత విశిష్టంగా తయారు చేయనున్నాయన్నారు. రాబోయే రెండు నెలల్లో 12 బీమా సంస్థల నుంచి బీమా ఉత్పత్తులను ప్రారంభించాలని యోచిస్తున్నామన్నారు. ప్రతి ప్లాన్ కూడా అపోలో ప్రత్యేక ప్రయోజనాలతో ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఓపీడీ (ఔట్‌పేషెంట్) కవరేజ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామన్నారు. మొదటి ఏడాదిలో రూ.80 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారతదేశపు మొదటి 'హెల్త్-ఫస్ట్ క్రెడిట్ కార్డ్' త్వరలో విడుదల కానుందని చెప్పారు. ముందస్తు ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించేందుకు 'అల్టిమేట్ హెల్త్ ఛాలెంజ్' ప్రారంభించామని తెలిపారు. తెలంగాణలో అపోలో 24ు7 విస్తరణకు హైదరాబాద్ కీలక కేంద్రంగా ఉందన్నారు. సాంకేతికత ద్వారా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. డాక్టర్




కన్సల్టేషన్లు, డయాగ్నొస్టిక్స్, మెడిసిన్ డెలివరీ, వెల్‌నెస్ వంటి సేవలను సమగ్రంగా అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 900 పైగా అపోలో ఫార్మసీ స్టోర్లు కలవన్నారు. ఇందులో 500 పైగా స్టోర్లు హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు. ఈ రిటైల్ నెట్‌వర్క్ వల్ల రాష్ట్రంలోని ఎక్కువ మంది ఒకట్రెండు కిలోమీటర్ల పరిధిలో అపోలో ఫార్మసీకి చేరుకోగలుగుతున్నారని చెప్పారు. ఇది నాణ్యమైన ఔషధాలను సమయానికి అందుబాటులోకి తీసుకొచ్చేలా చేస్తుందన్నారు. అపోలో 24ు7 డిజిటల్, ఫిజికల్ ఛానల్స్ ద్వారా నెలకు సుమారు 4.5 మిలియన్ల ఫార్మసీ ఆర్డర్లను ఇవ్వగలుగుతుందన్నారు. ఇందులో హైదరాబాద్ మార్కెట్ అత్యుత్తమంగా దేశవ్యాప్తంగా అపోలో ఫార్మసీ ఆర్డర్లలో 17 శాతం వాటాను కలిగి ఉందన్నారు. భారతదేశంలో మొదటిసారి ప్రారంభించిన క్విక్ కామర్స్ సర్వీస్ ఎంతో ఆదరణ పొందిందన్నారు. 19 నిమిషాల్లో ఔషధ డెలివరీకి విశేష స్పందన లభించిందన్నారు. హైదరాబాద్‌లోని కొన్ని ఎంపిక చేసిన పిన్‌కోడ్‌లలో ప్రారంభించిన ఈ సర్వీస్ ద్వారా ఇప్పటివరకు 80,000 పైగా ఆర్డర్లు 19 నిమిషాల్లో విజయవంతంగా డెలివరీ అయ్యాయని చెప్పారు. ఈ సర్వీస్‌ను త్వరలోనే తెలంగాణ అంతటా విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా అపోలో హెల్త్‌కో సీఈఓ మాధివనన్ బాలకృష్ణన్ మాట్లాడుతూ తెలంగాణ మా డిజిటల్ హెల్త్‌కేర్ వ్యూహంలో కీలకమన్నారు. ఎందుకంటే, ఈ ప్రాంతంలోని ప్రజలకు టెక్నాలజీ పరిజ్ఞానం అధికంగా కలదన్నారు. మొబైల్ వినియోగం కూడా అన్నారు. నాణ్యమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఆరోగ్య సంరక్షణకు ఉత్తమ అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఖురేషి పై వాక్యాలు సరికావు.

**సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి) :** కాశ్మీర్లోని పహిల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడులను తిప్పికొడుతూ భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి సోఫియా ఖురేషిని నిన్న బిజెపి మంత్రి అయినటువంటి విజయ్ షా పాకిస్తాన్ ఉగ్రవాదుల యొక్క సోదరి అని ప్రస్తావించడాన్ని దేశద్రోహంగా పరిగణించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఆదేశించినట్లు పాకిస్థాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాద శిబిరాలను ఎంతో ధైర్య సాహసాలతో ధ్వంసం చేసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినటువంటి భారత జవాన్ సోఫియా ఖురేషిని మతం పేరుతో కించపరచడాన్ని సిపిఐ గా ఖండిస్తున్నామని, బిజెపికి చెందిన మంత్రి మరియు కొంతమంది నాయకుల వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే జవానులు చేసినటువంటి త్యాగాలను పక్కనపెట్టి దానిని బిజెపి పార్టీకి కీర్తి తెచ్చిపెట్టే విధంగా మాట్లాడుతూ అందులో కూడా మతాన్ని తీసుకురావడం చూస్తుంటే వారికి ఈ దేశ సైన్యం పైన ఎంత ప్రేమ ఉన్నదో తెలియజేస్తుందని దేశ సైనికుల త్యాగాలను కించపరిచే విధంగా మాట్లాడడం సహించరానిదని అన్నారు. ఉగ్రవాద దాడులను, మతపరమైన వ్యాఖ్యలను, సైనికుల త్యాగాలను వాడుకొని బిజెపి చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని గతంలో పుల్వామా దాడిని, పార్లమెంటు పై దాడి చేసిన సమయంలో బిజెపి తమ ఎన్నికల్లో వాడుకున్నట్టు ఇప్పుడు కూడా వాడుకుందామని ప్రయత్నిస్తుందని కానీ దాన్ని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఈ దేశ సైనికుల చేసిన పనిని మతం పేరుతో మాట్లాడినటువంటి బిజెపి మంత్రి విజయషా ను మంత్రివర్గం నుంచి తొలగించి దేశద్రోహిగా ప్రకటించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## తూకంలో తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మాణిక్

**కల్హేర్. 14.మే. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తూకంలో తరుగు పేరుతో రైతులను దోపిడి అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న గోల్మాల్ అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.. నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రానికి సందర్శించిన సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అవి ఇప్పుడు రైతులకు నష్టం చేసి దళారులకు మేలుచేసే విధంగా మారుతున్నాయని అన్నారు. రైతులు పండించిన జొన్న వరి పత్తి పంటలను సీజనల్ గా కొనుగోలు కేంద్రాలకు తెస్తే తరుగు పేరుతో




రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. నారాయణఖేడ్ మనూర్ సిర్గాపూర్ కల్హేర్ నాగల్ గిద్ద కంగ్టి నిజాంపేట్ మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరిగాయని అనేక ఆరోపణలు వచ్చినా అధికారులు మాత్రం పట్టించుకోకోనే పరిస్థితి లేదని అన్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి ఉందని అన్నారు తూకంలో క్వింటాల్ కు ఐదు కిలోల తరుగు తీస్తూ రైతులను దోపిడీ చేయడం దారుణమని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యంను తరుగు తీయకుండా తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

# హిప్పో క్యాంపస్ పట్టుదలకు ప్రతిఫలంగా నిలుస్తాం..!

వైస్ ప్రెసిడెంట్ లలిత రెడ్డి

**నందిగామ, మే 14(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఉన్న హిప్పో క్యాంపస్ పాఠశాల పట్టుదలకు ప్రతిఫలంగా నిలిచిందని లర్నింగ్ సెంటర్ బెంగళూరు వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి లలితారెడ్డి అన్నారు. క్యాంపస్ విద్యార్థులు బోర్డ్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించింది హిప్పో క్యాంపస్ విద్య నైపుణ్యతను నిరూపిస్తూ 2025 సీబీఎస్సీ బోర్డు పరీక్షల్లో ఈ విద్యా సంవత్సరం 88.5%తో స్కూల్ టాపర్ గా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ శ్రీ, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వెంకటేశ్వరరావు, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రాక్షల్కర్ స్వప్న రూ.15000/-,తమ్మాలి నర్సింహ రూ.60,000/-, మహేష్ గౌడ్ రూ.60,000/-ల చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిఎం సహాయనిధి పేద వారికి వరంగా మారిందన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే మన ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు..ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు..

## శంషాబాద్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి) :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. శంషాబాద్ ఏసిపి గా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా బదిలీ కావడంతో శంషాబాద్ నూతన ఏసిపి గా శ్రీకాంత్ గౌడ్ గురువారం శంషాబాద్ లోని ఏసీపీ కార్యాలయంలో శ్రీనివాసరావు వద్ద బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ ను శంషాబాద్ ఎయిర్పోర్ట్ సిఐ బాలరాజు, శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ స్టాఫ్ అంత అప్రమత్తంగా ఉండాలన్నారు. శంషాబాద్ అంటేనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలు కూడా పోలీసులు సహకరించాలన్నారు. ప్రతి ఒక వ్యాపార సముదాయాలతో పాటు ఇండ్ల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసాల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్
- న్యాయం చేయాలని ఆప్ కు మోసపోయిన ప్యూరోపాల్ ఐటీ సొల్యూషన్స్ ఉద్యోగుల వినతి
- కంపెనీ బోర్డ్ తిప్పేయడంతో రోడ్డున పడ్డ సుమారు 200 మంది ఉద్యోగులు



**హైదరాబాద్, మే 14 (ప్రజా జ్యోతి) :** స్కిల్ హబ్ ద్వారా ప్యూరోపాల్ క్రియేషన్స్, ఐటీ సొల్యూషన్స్ కంపెనీలో చేరిన సుమారు 200 మంది ఉద్యోగులు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేయడంతో రోడ్డున పడ్డారని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. నిరుద్యోగుల ఆశలను తమకు అవకాశంగా మార్చుకుంటూ అందినకాడికి దోచుకుంటున్నా కొందరు ప్రబుద్ధులు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను నిండా ముంచుతున్నారని, లక్షల రూపాయలు వసూలు చేస్తూ మోసం చేస్తున్న సంఘటనలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయని, వీటిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఉద్యోగాల పేరుతో జరుగుతోన్న మోసాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఉద్యోగాలకోసం ఒక్కొక్కరు సుమారు రెండు లక్షలు ఇచ్చి మోసపోయిన ప్యూరోపాల్ క్రియేషన్స్, ఐటీ సొలుషన్స్ కంపెనీ ఉద్యోగులు లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం డాక్టర్ దిడ్డి సుధాకర్ కలిసి న్యాయం చేయాలనీ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లో ఐటి ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను నకిలీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని అన్నారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా ప్యూరోపాల్ ఐటీ సొలుషన్స్ లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ ఐటీ సొలుషన్స్ ఒక్కొక్కరి నుండి లాప్ టాప్, సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిందని, చేరిన రెండు నెలలకే జీతాలు కూడా ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డ్ తిప్పేసిందని, దింతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని చెప్పారు. ప్యూరోపాల్ ఐటీ సొలుషన్స్ కంపెనీ మోసంపై గుచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు చేస్తుందని, వారి డబ్బులు వారికి ఇప్పించి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు విజయ్ ముల్లంగి, నర్సింగ్ యమునా గౌడ్, సుధారాణి, రమ్య గౌడ్, అజీజ్ బైగ్, మహమ్మద్ షాబాజ్, ఖాన్, ఎస్.ఎన్. రెడ్డి, సోహైల్, ఎహసాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసం ఆకస్మిక తనిఖీలు .ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ మే 14 ( ప్రజా జ్యోతి):** అనుమానస్పదం గా సంచరిస్తే డైల్ 100 కు సమాచారం ఇవ్వాలని బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసు పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని నిరవహించారు ఈ నేపథ్యంలో బుధవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ పాన్ షాప్ చౌరస్తా , బోయినపల్లి చౌరస్తా , ఏడు గుడుల దేవాలయం ప్రాంతం, జయ నగర్, కంసారి బజార్ ,ప్రాతాలలో బోయినపల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు , %ణ×% సర్దార్ నాయక్ ల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల్లో, ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను వారి లగేజి, వస్తువులను బ్యాగులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా పలు ప్రాంతాలలో ని బస్తీలలో దేకు ఉంటున్న ఇతర ప్రాంతాల వ్యక్తులను ప్రశ్నించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు.మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సమాచారించిన, అనుమానస్పద వస్తువులు కనిపించిన అలానే వేరు వేరు రాష్ట్రాలకు సంబందించిన వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లాయితే పోలీస్ వారి డైల్ 100 కు తెలియజేయాలని సంఘ విద్రోహ శక్తులకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసు కొంటమన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మత్తు పదార్థాలు బానిసలూ కాకూడదని పేర్కొన్నారు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు వెల్లడించారు

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి) :** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 55 చెక్కులను బుధవారం శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ?500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉగాది నుండి సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దవనాకర్ గౌడ్, ఎంపిడీఓ మున్ని,డిప్యూటీ తహసీల్దార్ మేణు,ఆర్ఐలు కృష్ణ, సారిక, నాయకులు మహేందర్ రెడ్డి, నీరటీ రాజు ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్,సత్యనారాయణ, శ్రీనివాస్,కిట్టు, వేంకటష్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఫోటో రైటప్ : శంషాబాద్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



# సీబీఎస్ఈ అకడమిక్ టాపర్లకు ఘన సన్మానం

హైదరాబాద్, మే 14 (ప్రజా జ్యోతి): సీబీఎస్ఈ-2024-25 పదవ తరగతి పరీక్షల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ అకడమిక్ టాపర్లను స్కూల్ వైస్ చైర్పర్సన్ మణికొండ ప్రార్ధన బుధవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో నివృత్తి సంజీవ్ బహేటి, రుషికా జక్కుల అనే ఇద్దరు విద్యార్థినిలు అనారోగ్యం కారణంగా వారి తల్లిదండ్రులను కోల్పోయారని తెలిపారు. అయినప్పటికీ దుఃఖాన్ని దిగమింగి మొక్కవోని ధైర్యంతో వారు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ సీహెచ్.రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం- బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర

రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులకు ప్రత్యేకంగా ప్రాధాన్యతను ఇస్తున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానికంగా పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. బండ్లగూడ జాగీర్ లో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆపరేటర్స్ తో మేకనైస్డ్ అండర్ డ్రైనేజీ క్లీనింగ్ మాత్రమే జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా గుండ్రెడ్డి రమాదేవి



హైదరాబాద్, మే 14 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జాతీయ బిసి మహిళ సంక్షేమ కన్వీనర్, బిసి జాతీయ మహిళా ఉత్తమకారిణి గుండ్రెడ్డి రమాదేవిని బుధవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎంపిక చేసినట్లు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ముందుండి నిరుపేదలకు సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ కు, కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ రమాదేవి క్రీడలలో ఎన్నో అవార్డులు బహుమతులు గెలిచారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంఏ, ఎం ఫిల్ పూర్తి చేసి పిహెచ్డి చేస్తున్నారన్నారు. త్రోబల్, జోడులలో విద్యార్థులకు ఎన్నో క్రీడా శిక్షణ తరగతులు నిర్వహించారు. గత 25 ఏళ్లుగా బీసీ సంక్షేమ సంఘం ఉద్యమకారునిగా సేవలందిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా, మహిళా హక్కులు, మహిళ సాధికారత, మహిళ రిజర్వేషన్లు అంశాలపై జాతీయస్థాయిలో అనేక పోరాటాలు చేశారని తెలిపారు. భరతనాట్యంలో మంచి కళాకారుణిగా అనేక అవార్డులు అందుకున్నారని చెప్పారు. రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా విధులు నిర్వహిస్తూ మహిళలకు ఉచిత ఉపాధి, శిక్షణ తరగతులు నిర్వహించి ఉత్తమ పారిశ్రామికవేత్తగా అనేక సంస్థల ద్వారా ఎన్నో పురస్కారాలు పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక మహిళా సంస్థలకు మార్గదర్శకాలుగా ఉండి వారి సంక్షేమ, అభివృద్ధి కొరకు నిరంతరం సేవలందిస్తున్నారని చెప్పారు. శాంతి, పర్యావరణ పరిరక్షణ, మహిళా హక్కులపై ఎన్నో సదస్సులు నిర్వహించారని వివరించారు. ఈ సందర్భంగా రమాదేవికి వివిధ విద్యార్థి, యువజన, మహిళా, విద్యావేత్తలు డాక్టర్లు, ఇంజనీర్లు సంఘాలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కేశవ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మే 14 (ప్రజాజ్యోతి): పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమించేందుకు జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం చేపడుతున్న చర్యల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవనగర్ లో బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది ,స్థానిక నేతలు ,నాయకులు కార్యకర్తలు తో కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవ నగర్ లో వద్ద ఉన్న పూడ్చుకు పోయే విధంగా ఉన్న మట్టి కుప్పలను జేసీబీలతో లెవలింగ్ చేసి రోడ్డుపక్కన డంప్ చేసిన చెత్తను తొలగించడం,ఎండిపోయిన చెట్ల కొమ్మలను తీసివేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను చెత్తా చెదారాన్ని శానిటేషన్ వర్కర్స్ తో తొలగించి శుభ్రం చేయించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ... వ్యాధుల వ్యాప్తి మొత్తం అపరిశుభ్రమైన వాతావరణం కారణంగానే జరుగుతుందని అన్ని అన్నారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే సమాజం శుభ్రంగా ఉంటుందన్నారు.పారిశుధ్య నిర్వహణలో భాగంగా రోడ్లు, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి పెద్దపీట వేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈశ్వర్, తిరుపతి, సుమన్, నగేష్, రాజు, శ్రీను,యాదయ్య, గోవింద్, హనుమంతు, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది కృష్ణ ,మల్లేష్,కేశవ నగర్ వాసులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు



- హైడ్రా కమిషనర్ రంగనాథ్



రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి : అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని డాలర్ హిల్స్ కాలనీలో పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు బయట కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో బుధవారం పార్కు స్థలం కబ్జా అయిన ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. అనంతరం నిర్మాణదారులు మాట్లాడుతూ పార్కు స్థలం తాము కొనుగోలు చేయలేదని, డబ్బులు పెట్టి ల్యాండ్ కొనుగోలు చేసి ప్రభుత్వ అనుమతులు పొంది నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఇరువర్గాల మధ్య ఉన్న పత్రాలను పరిశీలించారు. మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.భారీ సెల్లార్లు కొడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణంలో బ్లాస్టింగ్ కు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్నారా అని ప్రశ్నించారు దీనితో అనుమతులు లేవని తెలియడంతో అనుమతులు లేకుండా ఎలా బ్లాస్టింగ్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ బ్లాస్టింగ్ లో ఎవరికైనా ఏమైనా జరిగితే ఎవరిది బాధ్యత అన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థ ఎన్ సీసీ ప్రతినిధులపై కమిషనర్ రంగనాథ్ మండిపడ్డారు.



## శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి)** ముందు వెళ్తున్న డీసీఎం లో వెనకాల నుంచి వస్తున్న మరో డీసీఎం ఢీకొనడంతో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ పై చోటు చేసుకుంది. ఆర్జీఐఏ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం రిలయన్స్ సూపర్ మార్కెట్ కు చెందిన కూరగాయల లోటుతో మేడ్చల్ జిల్లా కండ్లకోయ నుండి (AP 28 TA 7317) డీసీఎం శంషాబాద్ రావడానికి సూపర్ మార్కెట్ సూపర్వైజర్ కాల్వ అంజయ్య, డ్రైవర్ రాజు ఇద్దరు బుధవారం రాత్రి శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మీద వస్తున్న గా డీసిఎం డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న మరో ( డీసీఎం లో బలంగా ఢీకొట్టడంతో డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న సూపర్వైజర్ కల్వ ఐలయ్య (40) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు, మృతదేహం డీసీఎం క్యాబిన్లో ఇరుక్కుంది. డ్రైవర్ రాజుకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ రోడ్డు ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.


## మైనార్టీ గురుకుల అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి , మే 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా అడ్మిషన్లకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు. మైనార్టీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు %=ాజ% బహుమతి , జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షణ...

**కల్హే ర్.14.మే.టప్రజా జ్యోతి :** . సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి నూతన్ కుమార్ తన పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫార్మా రిజిస్ట్రేషన్ పై రైతులతో మరియు సిబ్బంది అధికారులతో ఫార్మా రిజిస్ట్రేషన్ యొక్క విధివిధానాలను పర్యవేక్షించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తమకు సంబంధించిన వ్యవసాయానికి ప్రధానమంత్రి కిసాన్ యోజన.. కిసాన్ క్రెడిట్ కానీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నారా రైతు భరోసా. రైతు బీమా. వ్యవసాయానికి సంబంధించిన సబ్సిడీ సేంద్రియ విత్తనాలు సేంద్రియర్లు సంబంధించిన సబ్సిడీలపై సమగ్ర సమాచారం ఫార్మా రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతుకు లబ్ధి అందించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని తెలిపారు ఇట్టి



కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారిని కృష్ణవేణి వ్యవసాయదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులలో నాణ్యత పాటించాలి

**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులలో నాణ్యత పాటించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ స్వర్ణలత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ కోసం ఐకెపి పొదుపు సంఘాల ద్వారా కుట్టించి పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఐకెపి సెర్ప్ కేంద్రాలు పామెన, ఊరెళ్ళలో మహిళా శక్తి కుట్టు కేంద్రాలను జిల్లా ప్రాజెక్టు అధికారి స్వర్ణలత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు కుట్టేటప్పుడు దగ్గర దగ్గరగా 3 నెంబర్స్ ప్రకారం కుట్లు వేయాలని సూచించారు. నాణ్యమైన దారాలు జిబ్స్, బటన్స్ వాడలన్నారు. చేవెళ్ల మండల పరిధిలో 79 ప్రభుత్వ పాఠశాలలో 4061 మంది విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో బాలికలు 2291 బాలురు 1770 ఉన్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కుట్టు కార్యక్రమం ఏర్పాటు చేసి ఒక డ్రెస్ కు 75



రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లో స్వయం సహకార సంఘాలలో ఏడు కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శోభారాణి, క్లస్టర్ కోఆర్డినేటర్ షబ్బీర్, ప్రభాకర్, సాగర్ నర్సింలు, మానయ్య, శ్రీనివాస్ యాదయ్య, అకౌంటెంట్ అరుణ, కంప్యూటర్ ఆపరేటర్ పూజ, మహిళా అధ్యక్షురాలు పుష్పలత పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు

- సుమారు 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, స్ప్లెండర్ బైక్ స్వాదీనం, పోలీసుల అదుపులో నలుగురు నిందితులు.
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డియస్పీ సత్త్యయ్య గౌడ్.



**సంగారెడ్డి , మే 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డియస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పగలు, రాత్రి దొంగతనాలు నివారించాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం సంగారెడ్డి డియస్పీ ఆద్వారంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ రోజు తేదీ: 14.05.2025 నాడు ఉదయం అందజ 6 గంటల సమయంలో సంగారెడ్డి బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటో నెంబర్ %ూా 23 నూ% 0092 గల దానిలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెల్లుతుండగా ఆటొను ఆపే క్రమంలో నలుగురు వ్యక్తులు ఆటొ దిగి పారిపోతుంటే వారిని పోలీసు వారు వెంబడించి పట్టుకొని పట్టుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు:**

1) మార్ల యాదగిరి తండ్రి అడివయ్య, వ: 44 సంగారెడ్డి టౌన్
2) మైనర్ బాలుడు వయసు:17 -18



3) మార్ల అనిత భర్త యాదగిరి, 4) తలారి లక్ష్మి భర్త భూమయ్య, ముస్లాపూర్ గ్రామం, సంగారెడ్డి జిల్లా

వివరాలలోనికి వెళ్ళితే : ఒకే కుటుంబానికి చెందిన నిందితులు జల్సాలకు అలవాటు పడి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని పగలు రెక్కి నిర్వహించి, తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని, రాత్రి దొంగతనాలకు పాల్పడుతూ నలుగురు నిందితులు కలిసి జిల్లాలో హత్నూర, సంగారెడ్డి టౌన్ సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలో ఈ సంవత్సరం 6 దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలైన వికారాబాద్, మోమిన్ పేట్ సైబరాబాద్ నర్సాపూర్ లలో నిందితుడు మార్ల యాదగిరి 35 దొంగతనాలు, మార్ల యాదగిరి మరియు మైనర్ నేరస్తుడు కలిసి 12 దొంగతనాలు మొత్తం 53 దొంగతనాలు చేసినట్లు నేరాన్ని అంగీకరించారు. పై నిందితుల వద్ద నుండి 29 తులాల బంగారం, 47 తులాల వెండి, నగదు 4 లక్షలు, ఒక స్ప్లెండర్ బైక్ నెంబర్ %u+% 15 4822 స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.



# ఘనంగా శంభాజీ రాజే జయంతి వేడుకలు

రాయికోడ్ మే 14 (ప్రజా జ్యోతి) : చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ తనయుడు మరాఠాయోధుడు శంబాజీ బోస్లే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంభాజీ బోస్లే చిత్రపటానికి పూల మాలలు వేసి, పూజా కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శివాజీ మరణం తరువాత మొఘల్ దండ యాత్రలను ఆపడంలో కీలకపాత్ర పోషించాడని, మరణంలో తన ధర్మాన్ని వీడని వీరుడని అందరూ శంభాజీ మహారాజు ఆదర్శంగా తీసుకుని నిరంతరం హిందూ ధర్మం కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

- చేవెళ్ల పిఎస్ లో కేసు నమోదు 8 మొబైల్స్ ఒక కారు స్వాధీనం

చేవెళ్ల మే 14 (ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవెల్లి గ్రామంలోని ఓ ఫామ్ ల్యాండ్లో పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పక్కా సమాచారంతో రాజేంద్రనగర్ జోన్ సిఐ అంజయ్య, ఎస్సైలు రవికుమార్, రాజశేఖర్ రెడ్డిల బృందం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారి నుండి 8 మొబైల్స్, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.అనంతరం చేవెళ్ళ పోలీస్ లు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎస్ఓటి బృందం గత కొద్దిరోజులుగా నిఘా పెట్టి వారిని జూదం ఆట స్థలంలో పట్టుకున్నారు. పేకాటలో గెలిచిన వారికి ఆన్లైన్ మని ట్రాన్సాక్షన్ చేయడం పోలీసులు గుర్తించామని స్పష్టం చేశారు. ఈ జూదంలో మొత్తం రూ. 2 లక్షల 41 వేల పైలుకు డబ్బులు చేతులు మారినట్లు పోలీసులు వెల్లడించారు. పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు సరెండర్ చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉందన్నారు. పేకాటలో పట్టుబడిన వారు ఇదివరకు మూడుసార్లు పట్టుబడ్డారు. రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాబాద్, మోకిలా, నార్సింగి తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# బిఆర్ఎస్ పార్టీ కి పూర్వవైభవం తెస్తాం మారబోయిన రవి యాదవ్

- అనిత మరియు సాయినందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నుండి భారీ చేరికలు.



శేరిలింగంపల్లి,మే 14 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో సాయి నందన్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా మరబోయిన రవి యాదవ్ కు శాలువాతో సత్కరించడం జరిగింది.మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ముందుగా మన దేశం కోసం పోరాడి ప్రాణాలు విడిచిన మురళి నాయక్ ఆత్మ శాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని ఇంకా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల పైన నిరంతరం కృషి చేస్తామని ఎల్లప్పుడూ మీకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటాదని చెప్పుకొచ్చారు. మీకు ఎటువంటి సమస్య ఉన్న ప్రతి నియోజకవర్గంలో ప్రతి ఏరియాలో మన టిఆర్ఎస్ నాయకులు ఉంటారు మీకు అందుబాటులో వారికి మీ సమస్యలు వెల్లడిస్తే తక్షణమే నాయకులు మీ చెంతకు చేరి సమస్యలు అక్కడే పరిష్కరిస్తారు. రవి యాదవ్ ఉత్సాహం చూసి ప్రజల్లో చైతన్యం రావడంతో ఒక్క ఒక్క మహిళ కాంగ్రెస్ ప్రభుత్వం ని దుర్భాషతో తిట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదు నమ్మించి గొంతు కోశారు ప్రజలని ఆరు గ్యారెంటీలు అన్నారు కానీ చేసింది ఒక్కటి బస్సు సౌకర్యము ఇది కూడా విఫ్లమయింది. షాది ముబారక్, కాలేజీ విద్యార్థులకు స్కూటీ, లాప్టాప్స్, గ్యాస్, పెన్షన్ 4000, ఇంట్లో ఉండే మహిళలకు 2500, కళ్యాణ్ లక్ష్మి కింద తులం బంగారం, రుణమాఫీ, చెప్పుకుంట పోతే 420 జూట మాటలతో గెలిచాడు. గెలిచాక ఏం చేయాలో అర్థం కాలేక కెసిఆర్ కట్టించిన డబల్ బెడ్ రూములు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పేరు తెచ్చుకుంది. ఇక బిజెపి విషయానికి వస్తే మతానికి తప్ప డెవలప్మెంట్ కి పెద్ద పీట వేసే స్థితిలేదు ఎప్పుడు చూడు హిందువులు గురించి మాట్లాడటం తప్ప మన దేశం కోసింది చేసింది ఏమీ లేదు కాబట్టి ప్రజలారా మీరు గుడ్డిగా ఏ నాయకుడిని నమ్ముకుని ఓటు వేయకండి. ఇప్పుడున్న లింగంపల్లి కార్పొరేటర్ కూడా టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచే కాంగ్రెస్ లోకి వెళ్ళాడు మల్లి ఓట్లు వస్తే మీ దగ్గరికి వచ్చి మల్ల మాయమాటలు చెబుతాడు కాబట్టి ఈసారి వాళ్లని మనం ఎలా బుద్ది చెప్పాలో అల మన ఓటు కెసిఆర్ బాపుకు వేసి వాళ్లకి బుద్ధి చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్,పవన్, రవి కుమార్, స్వామినాథన్, సాయి నందన్ ముదిరాజ్, అనిత,నాగమణి, పద్మ, సునంద, రేణుక, గంగాధర్, తరబాయ్, కళ్యాణి, యశోద, కృష్ణ భాయ్, శంకర్, రమేష్, భాగ్యశ్రీ, దయాకర్, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదముగా జనగాం స్కూల్ బస్సు బోయినపల్లి లో దగ్ధం



సికింద్రాబాద్/ కంటోన్మెంట్ మే 14 ( ప్రజా జ్యోతి): బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్ట్ ప్రాంతం మరమత్తు లకోసం వచ్చిన జనగాం కు చెందిన ఓ స్కూల్ బస్సు అనుమానాస్పదంగా దగ్ధం కాగా పక్కనే ఉన్న డీసీఎం వ్యాను కూడా పూర్తిగా దగ్ధమైనది . బుధవారం వాహనాలకు డెంటింగ్ పని చేస్తుండగా స్కూల్ బస్సు లో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైనట్లు ఫెయిర్ స్టేషన్ కు సమాచారం అందించిన స్థానికుడు తెలిపాడు . సకాలంలో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఈ మెకానిక్ షెడ్ లో దగ్ధమైన బస్సు అసలు ఎలా దగ్ధమైందని ఆకస్మాత్తుగా బస్సులో మంటలు ఎలా చెలరేగాయో అర్థం కాని ఆందోళనకర పరిస్థితుల్లో పోలీసులు ఫైర్ సిబ్బంది సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.బస్సు యజమాని జరిగిన సంఘటనకు సంబంధించి వివరాలు అడుగగా దాటవేసే ధోరణితో మాట్లాడుతూ అసలు మీడియాకు ఏమి అవసరం అంటూ అసందర్భంగా మాట్లాడటం చర్చనీయాంశం అయింది , ఐతే కాకుండా పోలీసులకు ఫైర్ ఇతర శాఖల అధికారులకు సహకరించకపోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అంత పెద్ద మెకానిక్ షెడ్ ఆవరణలో ఆ ఒక్క బస్సే ఎందుకు దగ్ధమైందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. కాగా ప్రమాదం జరిగిన విషయం లో బస్సు సంబంధించిన వ్యక్తి పోలీసులకు ఫిర్యదు చేయకుండా దాటవేసే ధోరణితో మాట్లాడుతుండటం తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం తో ఈ ప్రమాదం పై పోలీసులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

# దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం...



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే.14 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డులో గల డబుల్ బెడ్ రూం, గాంధీ నగర్, శ్రీరాం నగర్ లలో బుధవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ బస్తీ బాట పర్యటన చేశారు .ఈ సందర్భంగా బస్తీ ప్రజలు బస్తీలో కమ్యూనిటీ హాల్ లేక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యేకు తెలియజేశారు.కాలనీలో సరిగా లేదని అదేవిధంగా మంచినీటి పైప్లైన్ బోర్ వెల్ ఏర్పాటు చేయాలని తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మంచినీటి సరఫరా పై అంతస్తుల వరకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు లేక కాలనీలోని కొన్ని ఏరియాలు చీకట్లో ఉన్నాయని తెలిపారు.ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే బస్తి వాసులతో మాట్లాడుతు.. బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తానే స్వయంగా కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు.అదేవిధంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ,మురికి కాలువలు,విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి,ప్రతీ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే వెంట బస్తివాసులు ఉత్తరయ్య, వినోద్,దయానంద్, నాగేష్,రాజేష్ యాదవ్, షణ్ముఖం, మురళి, నాగరాజు,బర్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి రెండు ఎడ్లు మృతి

**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో పిడుగు పడి రెండు ఎడ్లు మృత్యువాత పడ్డాయి. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం పట్నం సదానందం కు చెందిన రెండు ఎడ్లను పొలం వద్ద బావి కాడ కట్టేశారు. సాయంత్రం వేళ కురిసిన అకాల వర్షంతో పిడుగు పడి రెండు ఎడ్లు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న రైతు రెండు ఎడ్ల వద్దకు చేరుకొని బోరున విలపించాడు. కష్టం చేసుకునే బతికే తనకు ఎడ్లు చనిపోవడంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# మీడియాతో మాట్లాడుతున్న సంతపురం అనీల్ కుమార్



**మొయినాబాద్, మే 11 (ప్రజా జ్యోతి ):** పోలీసులు భూతగాదాల్లో ఎక్కువ జోక్యం చేసుకుని పెద్దోళ్లకు మద్దతు తెలుపుతూ నాలాంటి బలహీనుడిపై అక్రమ కేసులు పెట్టి పోలీసులు చిత్ర హింసలకు గురి చేస్తున్నారని, పోలీసులతో నాకు ప్రాణభయం ఉందని, ప్రాణ = హెచ్ఆర్సీని ఆశ్రయించానని నన్ను ప్రభుత్వం కాపాడాలని నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన సంతపురం అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని పో రెవెన్యూ పరిధిలో మా తాత కిష్టయ్య పేరు మీద ఉన్న పట్టా భూమి వారసత్వంగా మా తండ్రి నగేష్ పేరు మీద పట్టా మార్పిడి జరిగింది.. నేను గారు ఏండ్ల వయస్సులో ఉన్నప్పుడు మా అమ్మ 2003లో చనిపోయింది. అమ్మ చనిపోయిన నా పెద్దలు గ్రామ పంచాయతీ లెటర్ యాడ్పి ఒక ఒప్పందం రాసారు మా తండ్రి మరళ పెళ్లి చేసుకుంటే సగం వాటా తనకు రావాలని గ్రామ పెద్దలు మా తాత, మా నాయన సమక్ష్యంలో ఒప్పందం రాసారు. అయితే మా నాన ఆ ఒప్పందాన్ని కాలరా " నాన పేరు మీద ఉన్న భూమిని నాకు తెలియకుండ 2006లో విక్రయించాడు. అయితే నేను మేజర్ అయిన తరువాత మా తాత సహాయంతో 2023లో గ్రామంలో పెద్దలు రాసిన ఒప్పంద పత్రం. భూమి పత్రాలను తీసుకుని నాకు సగం వాటా (ఆశ్రయిస్తే సగం వాటా రావాల్సిందేనని కోర్టు 23 డిసెంబర్ 2023లో ప్రిలిమినరీ డిక్రీ వెలువరిస్తూ తీర్పు ఇచ్చింది. 2024లో మార్చి 20వ తేదిన అడ్వకేట్ కమిషనర్ జనరల్ సర్వే ప్రకారం కోర్టు ద్వారా భూమిని సర్వే చేయించారు. ప్రిలిమినరీ కోర్టుకు వెళ్తే 2024 జూన్ 6వ తేదిన ఫైనల్ డిక్రీ ఇచ్చింది. కోర్టు ఇచ్చిన ఫైనల్ డిక్రీ ద్వారా భూమి కబ్జాలోనికి వెళ్లే సమయంలో మా తండ్రి నుంచి భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులకు కూడ సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం ఇచ్చిన సు ఎవరు కూడ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కోర్టు ఇచ్చిన డిక్రీ పత్రాలతో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు పెట్టుకుంటే 2025లో మార్చి18న నాకు ధరణి పాసు బుక్ వచ్చిందని తెలిపాడు భూమిని కబ్జా తీసుకుని ఫ్రీకాస్టు వేసుకుంటే పోలీసులు మా నాన వద్ద భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు గత నెల 21 అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వచ్చి కూల్చివేయడంతో పాటు తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలంటూ ఈటెలకు విజ్ఞప్తి

**తనవంతుగా 10 లక్షల రూపాయలు ప్రకటించిన ఈటెల**



**అబ్దుల్లాపూర్ మెట్టు మే14 (ప్రజా జ్యోతి) :** తమ కాలనీలో కమ్యూనిటీ హాల్, మహిళా భవనం నిర్మాణానికి సహకరించాలంటూ శ్రీదేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చలకుర్తి విష్ణు చారి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఇళ్ల పట్టాల కోసం స్థానికంగా రేషన్ షాపు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇంటి పన్నులు చెల్లించడం ద్వారా డబ్బులు ఫ్లోర్ నిర్మాణానికి అనుమతులు కూడా లభిస్తాయని, గత 30 సంవత్సరాలుగా తమ కాలనీలో 1200 కుటుంబాలు నివాసం ఉంటున్నామని, గర్భిణీ స్త్రీల కోసం అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపడితే గర్భిణీ స్త్రీలు మండుటెండలు నిలబడవలసిన దుస్థితి ఏర్పడుతుందని, వివాహాలు చిన్నచిన్న శుభకార్యాలు చేసుకోవడానికి తమ ఇండ్లలో ఇరుకైన గదుల్లో స్థలం సరిపోదం లేదని, లక్షల రూపాయలు పెట్టి ఫంక్షన్ హాల్ లో శుభకార్యాలు చేసే స్తోమత తమకు లేదని, కాలనీవాసుల ఆరోగ్య సమస్యల గురించి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేద్దామంటే కమ్యూనిటీ హాల్ కరువైందన్నారు, ఈ సందర్భంగా వారు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి తమకు కమ్యూనిటీ హాల్ మరియు మహిళా భవన నిర్మాణం కోసం 240 గజాల స్థలాన్ని కేటాయించి రెండంతస్తుల భవనాన్ని నిర్మించి ఇవ్వాలని ఆయనకు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను సావధానంగా విన్న ఎంపీ ఈటెల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతుగా 10 లక్షల రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. త్వరలో కాలనీవాసులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం జిహెచ్ఎంసి కార్యాలయం వెళ్లి తమ సమస్యలను ప్రస్తావిస్తామన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం చింతల సురేందర్ యాదవ్ బాధ్యత తీసుకొని ఎంపీ ఈటెలను కలిసే ఏర్పాటు చేశారని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దోమల శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చెలకుర్తి విష్ణు చారి, కార్యనిర్వాహక అధ్యక్షులు చిట్యాల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు మొగిలి పాక మీనయ్య, బుడిగ మహేష్ గౌడ్, తన్నీరు చిరంజీవి,గౌరవాధ్యక్షులు మారగోని కృష్ణ యాదవ్, న్యాయ సలహాదారులు మల్లెపాక అనిల్, సలహాదారులు పాలకూరల శ్రీనివాస్ గౌడ్, మందడపు కృష్ణ, సహాయ కార్యదర్శులు దొంతుల అనిల్ యాదవ్, నకిరేకంటి కిరణ్ గౌడ్, గుమ్ముల సిద్ధులు, కోశాధికారులు బుక్క రమేష్ నాయక్, గోవిందం నరేందర్, సహాయ కోశాధికారులు రాజశేఖర్ రెడ్డి, నాగేరి మధు ముదిరాజ్,ప్రచార కార్యదర్శి నూకల ప్రసాద్ యాదవ్, దార్ల రాజ్ కుమార్, నిరుడు నగేష్, కన్నెబోయిన సైదులు యాదవ్, కార్యదర్శులు సుధ గాని గణేష్ గౌడ్, షేక్ సికిందర్, జింకల శివ ముదిరాజ్, రాఘవేందర్ వరికుప్పల తదితరులు పాల్గొన్నారు.

# సోఫియా ఖురేషి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు మే14 (ప్రజా జ్యోతి) :** కాశ్మీర్ లోని పహల్గాంలో భరతజాతి ముద్దుబిడ్డల ప్రాణాలను బలిగొన్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కూకటి వేళ్లతో అణచివేసేందుకు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో ముఖ్య భూమిక పోషించి భారతజాతి జేజేలు అందుకున్న సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. ఉగ్రవాదులదాడులను తిప్పికొడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కు నాయకత్వం వహించి ఆపరేషన్ సింధూరం విజయవంతం చేసిన వీర మహిళ సోఫియా ఖురేషి పై మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజెపి రాష్ట్ర మంత్రి అజయ్ షా ఆమెను పాకిస్తాన్ తీవ్రవాదుల సోదరిగా ప్రస్తావిస్తూ దేశద్రోహి అంటూ అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన సదరు మంత్రిని వెంటనే అరెస్టు చేయాలని ఆందోజు డిమాండ్ చేశారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రభుత్వ ఆదేశాలను శిరసా వహిస్తూ ఉగ్రవాదులను తుద ముట్టించడమే తన కర్తవ్యం గా భావించి పాకిస్తాన్ దేశంలో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన మహిళ ధైర్య సాహసాలను అభినందించవలసింది పోయి మతం పేరుతో దూషించడం సిపిఐ పార్టీ ఖండిస్తుందన్నారు. బిజెపి పార్టీకి చెందిన కొందరు నాయకుల వ్యాఖ్యలను చూస్తే జవానులు దేశం కోసం చేసిన త్యాగాలను వారి పార్టీ ప్రయోజనాల కోసం వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. దీనిని బట్టి వారికి దేశభక్తి ఎంత ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను ప్రజలు క్షమించరని, గతంలో పార్లమెంట్ పై దాడిని ఉల్వామ దాడులను పార్టీ కోసం వాడుకున్నారని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారు. అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన బిజెపి మంత్రిని వెంటనే పదవి నుండి తొలగించి దేశద్రోహం కింద అరెస్టు చేయాలని రవీంద్ర చారి డిమాండ్ చేశారు.

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన శక్తి పంప్స్



**ఖైరతాబాద్,మే14(ప్రజాజ్యోతి) :** శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ మార్చి31తో ముగిసిన త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కీలక మెట్రిక్స్‌లలో గణనీయమైన వృద్ధితో గుర్తించబడిన ఫైనాన్సియల్ ఇయర్ 25లో అద్భుతమైన ఆర్థిక పనితీరును నివేదించామన్నారు. మా అత్యధిక ఆదాయం రూ. 25,162 మిలియన్లు అని నివేదించాము, ఇది వార్షికంగా 83.6% పెరిగింది, అయితే అనూహ్యంగా 188.2% పెరిగి రూ. 4,084 మిలియన్లకు చేరుకుంది. ఈ ఆకట్టుకునే టాప్‌లైన్ వృద్ధి మా దేశీయ మరియు ఎగుమతి వ్యాపారాలలో బలమైన ప్రదర్శనల ద్వారా నడపబడింది, కార్యాచరణ సామర్థ్యాలపై మా అచంచలమైన దృష్టి ద్వారా లాభదాయకత మరియు మార్జిన్లు మరింత బలపడ్డాయన్నారు. ఫైనాన్సియల్ ఇయర్ 25లో గణనీయంగా అధిక ఆదాయాలు ఉన్నప్పటికీ. ఫైనాన్సియల్ ఇయర్ 24లో 178 రోజుల నుండి స్వీకరించదగిన రోజులు 152 రోజులకు తగ్గాయి మరియు రాబోయే సంవత్సరాల్లో ఈ ధోరణి మెరుగుపడుతుందని మేము ఆశాభావంతో ఉన్నాము. ఎగుమతి వ్యాపారం బలమైన పనితీరును ప్రదర్శిస్తూనే ఉంది, ఫైనాన్సియల్ ఇయర్ 25లో 52.7% పెరిగి రూ. 4,368 మిలియన్లకు చేరుకుంది. ఆఫ్రికా, ఆసియా మరియు మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాలలో మా బలమైన స్థానం ఈ వ్యాపారం స్థిరంగా మరియు స్థిరంగా ఉండేలా చేస్తుందన్నారు.

# నడిగడ్డ రైతుల సిరుల పంట ఆయిల్ ఫామ్ సాగు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 14:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో తక్కువ పెట్టుబడి శ్రమ తక్కువతో అత్యధిక రాబడి రాజోలి,వడ్డేపల్లి,మండల కేంద్రాలలో ఫామ్ ఆయిల్ సాగు చేసి నాలుగు సంవత్సరాలు గడిచింది మొదటి దఫ్ఫాగా వేసిన పంటలు చేతికి రావడం తో మాన్ దొడ్డి చుట్టుపక్కల గ్రామాల రైతులు కోత ప్రారంభించారు,వారికి 43 టన్నుల గెలలు వరకు దిగుబడి రావడం ద్వారా అత్యధిక దిగుబడి వచ్చినందుకు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.తక్కువ పెట్టుబడి అధిక రాబడి శ్రమ తక్కువ దాదాపు 800 ఎకరాల వరకు సాగు చేయడం జరిగింది.4 వ సంవత్సరం పంటల నుండి గెలలు కోతకు ప్రారంభమయ్యాయి ఇంకా ఈ దిగుబడిని చూసి రైతులు ఎంతో మంది సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు.ఈ సంవత్సరం వీటి ధర 20,600గా ఉన్నదని రేటుతో పాటు దిగుబడి కూడా అత్యధికంగా ఉండడంతో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు రైతులకి అత్యధిక సదుపాయాలతో మన జిల్లా మన తాలూకా లోనే ఎర్రవల్లి మండలం బీచుపల్లి లోనే ఆయిల్ ఫామ్ కర్మాగారం బీచుపల్లి ఆయిల్ మిల్లులో త్వరలోనే ప్రారంభం కాబోతుందని మరింత భరోసాతో రైతులు పండించిన పంటకు కూడా మనం ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేదని మక్కువ చూపుతున్నారు అత్యధిక దిగుబడి సాధించిన రైతులు కృష్ణమూర్తి, వై శ్రీలక్ష్మి, సత్యనారాయణ, వైయస్ ప్రసాద్,లక్ష్మీనారాయణ తదితరులు రైతులు మిగతా రైతులు కూడా చెప్పి పంట వేయించడానికి ముందుకు వస్తున్నారు అదేవిధంగా రైతులకు కావలసిన సమాచారం కొరకు ఎప్పటికప్పుడు ఉద్యానవన శాఖ తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండి, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి సూచన మేరకు మేనేజర్ వెంకటేష్, మండల ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు అధికారులు ఉంటూ మొక్క ఇచ్చినప్పటినుండి దాని పెరుగుదల పంట చేతికొచ్చే వరకు రైతు కు అన్ని విధాల అవగాహన కల్పిస్తూ ఉంటారు ఎప్పటికప్పుడు సమస్యలు ఉన్న వారికి సలహాలు సూచలిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో రైతులకు కాసుల వర్షం కురిపించే ఏకైక పంట అత్యధిక దిగుబడి ఉండేది అంటే ఆయిల్ ఫామ్ సాగులోనే ఉంటుందని వారు తెలియజేశారు.



## తైక్వాండో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన సీతారాం నాయక్

**నాగర్ కర్నూల్ -టౌన్- మే 14 ప్రజా జ్యోతి :** నాగర్కర్నూల్ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం చెర్ల ఇటిక్యాల గ్రామం లో తైక్వాండో వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారామ్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తైక్వాండో శిక్షణ శిబిరానికి వచ్చి సెల్ఫ్ డిఫెన్స్,కిక్ పంచులు, నేర్చుకోవాలి,గ్రామ స్థాయిలో జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సర్టిఫికెట్ సాధించాలన్నారు. అలా సాధించిన విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం జాబ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆయన వెంట నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రటరీ రవికుమార్ ఉన్నారు.

## పేకాట స్థావరంపై క్రిష్ణా పోలీసులు దాడులు

**- ఐదుగురిపై కేసు నమోదు చేసిన కృష్ణ ఎస్సై నవీద్**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 14 (ప్రజా జ్యోతి):** కృష్ణ మండల శివారులో కొంతమంది డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో కృష్ణ ఎస్సై నవీద్ తన పోలీస్ సిబ్బందితో పేకాట సవరం పై దాడులు నిర్వహించి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణ మండల శివారులోని కృష్ణ బ్రిడ్జి పక్కన పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ నవీద్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాట స్థావరంపై పోలీసులు నిర్వహించిన దాడులలో ఐదుగురి నుంచి 29,420 రూపాయల నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు క్రిష్ణ ఎస్సై నవీద్ తెలిపారు.

## మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన కాంగ్రెస్ నేతలు..

**కల్వకుర్తి, మే 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను హైదరాబాదులో వారి నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ లు బృంగిఆనంద్ కుమార్ ,సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మైనారిటీ నాయకులు మాజీ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్, నాయకులు దామోదర్ రెడ్డి తదితరులు కలిశారు

# ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



**కల్వకుర్తి, మే14 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎదురవుతున్న పెంపొందించడంలో అవరోధాలను అధిగమించేందుకు తెలంగాణ విద్యాశాఖ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో ఐదు రోజుల వృత్యంత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన 160 మంది రిసోర్స్ పర్సన్ లకు కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను ఆయన సందర్శించిమాట్లాడారు. ఉపాధ్యాయులకు తెలుగు మౌళిక భాషాభివృద్ధిపై గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించడం కోసం, ప్రతి విద్యార్థి సొంతంగా చదవడం, రాయడం కోసం,స్కూల్ లీడర్షిప్ మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ పద్ధతిలో 3 దృబోధన మొదలగు పైన ఐృత్యంతర శిక్షణ అందిస్తున్నామని జూన్13 విద్యాబోధన మొదలగు అంశాల పైన వృత్యంతర శిక్షణ అందిస్తున్నామని జూన్ నుంచి ప్రారంభమయ్యే ఉపాధ్యాయులు పాఠశాలల్లో మరింత అర్థవంతంగా బోధన చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరం కృషి చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లోఅదినిరూపితమైందని అన్నారు. జిల్లా 23 స్థానం నుంచి 132 స్థానం లో నిలవడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు.. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు రఘురాం, మణికంఠ రాజేందర్, నెహ్రూ ప్రసాద్, శోభన్ బాబు, రాజేందర్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

**-ఆర్ డి ఓ కార్యాలయం నుండి ప్రారంభమైన తొలగింపు**

**నాగర్ కర్నూల్, ( టౌన్ )మే 14 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాల వాడ నుంచి కొల్లాపూర్ చౌరస్తా,మరియు నల్లవెల్లి రోడ్డులోని అనుమతులులేని అక్రమనిర్మాణాలను, రేకుల షెడ్లను తొలగించడానికి మున్సిపల్, రోడ్లు భవనాల శాఖ అధికారులు సన్నద్ధమయ్యారు. బుధవారం రెవిన్యూశాఖ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తుతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. అదేవిదంగా ఇంటి నిర్మాణాలకు అనుమతులు తీసుకోకుండా నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ లను,మున్సిపల్ అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించడానికి అధికారుల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ప్రధాన రహదారులపై అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన కమర్షియల్ షెడ్లను,ఫుట్ పాత్ లపై అక్రమంగా కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను తొలగించనున్నట్లు అధికారులు తెలిపారు.







## రైతులను పరేషాన్ చేస్తున్న మిల్లర్లు

**నర్వ మే 14 ప్రజా జ్యోతి :** రైతు ధాన్యాన్ని పండించడం ఒక సవాలు అయితే,దాన్ని అమ్ముకోవడం మరొక సవాలుగా మారుతుంది. అసలే అంతంత మాత్రంగా ఉన్న దిగుబడులు. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే రైస్ మిల్లర్లు చీడపీడల కంటే ప్రమాదకరం గా మారుతున్నారు. అందిన కాడికి దోచుకోవడమే వీరి లక్ష్యమా....అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. మరికల్ మండలం ఎలిగండ్ల దగ్గర ఉన్న సాయి బాలాజీ పారాబైల్డ్ రైస్ మిల్లు లో వడ్లు అమ్మడానికి వచ్చిన వివిధ గ్రామాల రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తాలు ఉంది అని చెప్పి దిగుమతికి నిరాకరించి బస్తాకు బస్తాకు కేజీన్నర చొప్పున కోత విధించడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ధాన్యాన్ని దిగుమతి చేసుకునే రైస్ మిల్ యజమాని దిగుమతి సందర్భంగా బస్తాలలో తాలు అధికంగా ఉందని కొర్రి పెట్టడం జరిగింది. కేజీన్నర ధాన్యాన్ని, అదనంగా ఇవ్వాల్సిందేనని మిల్లర్ పట్టుబట్టడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో అంగీకరించినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 14: ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినటువంటి వారు గ్రౌండింగ్ త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. బుధవారం నాడు నవాబ్ పేట్ మండలంలో దేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ దేపల్లి గ్రామంలో సుమారుగా 93 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో 40 ఇండ్లు గ్రౌండింగ్ కాలేదని వాటిని త్వరగా పూర్తి చేయాలని వారు తెలిపారు, ఇందిరమ్మ కమిటీలు ఇల్లు మంజూరైన లబ్ధిదారులను నిర్మాణం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె తెలిపారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ఆమె నేరుగా మాట్లాడి ఇండ్లు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు. ఇంటి నిర్మాణం అనుసరించి దశలవారీగా డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇల్లు నిర్మాణానికి మొత్తం ఖర్చు ఎంత వస్తుందని మేస్త్రీలకు ఎంత చెల్లిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం డిజైన్ ప్రకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. పేదవాళ్ల ఇండ్లు తక్కువ ఖర్చుతో నిర్మాణం చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలు వారికి సహాయ సహకారాలు అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



# రైతులపై కక్ష సాధిస్తున్న రైస్ మిల్లుల యజమానులు

**నర్వ మే 14 ప్రజా జ్యోతి :** రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతూ మీ వడ్లు మాకొద్దు అని బుకాయించడం ఏంటని సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి జి వెంకట్ రామ్ రెడ్డి ప్రశ్నించారు. అడ్డగోలుగా దోచుకుంటున్న రైస్ మిల్లర్లు అనే శీర్షిక వివిధ పత్రికలలో మంగళవారం ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం మరికల్ మండలం పసుపుల దగ్గర ఉన్న సాయి బాలాజీ పారాబైల్డ్ రైస్ మిల్లును సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులకు సంబంధించిన కొనుగోలు,ధాన్యం వివరాలు తదితర వాటి వివరాలను గురించి తెలుసుకున్నారు. రైతులు విక్రయించేందుకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ,తరుగు,తాలు అని ఇతరత్రా కారణాలు చూపించి ఇబ్బందులకు గురి చేస్తూ అధికంగా కోత విధిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల హెచ్చరింపుకు గురి చేసిన రైతులపై బుధవారం నర్వ మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు ధాన్యాన్ని తీసుకుని విక్రయించేందుకు వెళ్ళగా సాయి బాలాజీ పారాబైల్డ్ మిల్ యజమాని రైతులపై దురుసుగా ప్రవర్తిస్తూ నర్వ మండలం లోని గ్రామాల రైతుల వడ్లు నా మిల్లుకు వద్దు,నేను తీసుకోను ఇతర మిల్లులకు వెళ్ళండని ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడినట్లు పలువురు రైతులు తెలిపారు. వడ్లను తాలు లేకుండా,మ్యాచర్ కరెక్ట్ గా ఉండి,ప్యాడి క్లీనింగ్ మిషన్ ద్వారా క్లీన్ చేసి ధాన్యాన్ని తీసుకురావాలని,లేకుంటే



నా మిల్లుకు రావద్దు అని దుబాయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇట్టి విషయంపై బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిబంధనలో ఉన్న దీనికి భిన్నంగా అధికారులు మిల్లర్లకు ఆదేశాలిస్తూ బస్తాకు కిలోన్నర తరుగు తీసుకోవాలని అనధికారికంగా చెబుతున్నారు. దీంతో మిల్లర్లు ఇష్టం వచ్చినట్లుగా ఆడిందే ఆట...పాడిందే పాట అన్న చందంగా ఒక్కింతకు మూడింతలు కోత విధిస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఇలా చేసుకుంటూ పోతే రైతుల పక్షాన రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగము,ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు స్పందించి రైతులకు చేస్తున్న మోసాన్ని అరికట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న జిల్లా జడ్జి సాయి రమాదేవి

**హుస్నాబాద్, మే 14 (ప్రజా జ్యోతి):** దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం జాతరలో భాగంగా బుధవారం అమ్మవారిని సిద్దిపేట జిల్లా జడ్జి సాయి రమాదేవి, హుస్నాబాద్ ఏసిపి పోలీస్ సదానందం అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, ఆలయ అర్చకులు పరమేశ్వర్ శర్మ, సతీష్ శర్మ



పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేదమంత్రాలతో పూజలు చేయడం జరిగినది. అమ్మవారి తీర్థప్రసాదలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ధర్మకర్తలు పచ్చిమట్ల రాధ, పూదరి శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల నర్సా గౌడ్, ముప్పడి రాజిరెడ్డి, గాజుల భగవాన్ నేత, దుద్దెల్ల శ్రీనివాస్, సావుల వెంకటస్వామి, బెక్కంటి రాజయ్య, శాతబోయిన శరభంద రాజ్ యాదవ్, వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలి

**నాగర్ కర్నూల్, మే 14 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించి రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. వనపట్ల గ్రామంలో గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా,కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్ లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఎట్టి



పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని,కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించి లారీలు,హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 14:** మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో చౌడపూర్ గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ఆకస్మిత తనిఖీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ నిర్ణీత తేమశాతం పరిశీలించి కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ గన్ని సంచులు కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని ఆమె తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది దానికి సంబంధించిన వారు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దయతో సుభిక్షంగా ఉండాలి

**లింగంపేట లో పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**తొగుట మే 14 (ప్రజా జ్యోతి):** పెద్దమ్మ చల్లటి చూపుతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు అమ్మవారిని వేడుకున్నారు. మండలంలోని లింగంపేట లో జరుగుతున్న పెద్దమ్మ ఉత్సవాల్లో భాగంగా జరిగిన పెద్దమ్మ – పెద్దిరాజు ల కళ్యాణోత్సవం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..కాగా దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాతమ్మ పెద్దమ్మ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు చిలివేరి మల్లారెడ్డి, బోధనం కనకయ్య, సుతారి రమేష్, కర్ణాకర్, లక్ష్మీనారాయణ, మల్లేశం అంజయ్య, సామెందర్, యాదగిరి, రేణయ్య, తగరం అశోక్, బండారు స్వామి గౌడ్,కనకరాజు, రాజిరెడ్డి, బాలరాజు, నరేందర్, కృష్ణ తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్






**నాగర్ కర్నూల్, మే 14 ప్రజా జ్యోతి :** ఈ దేశంలో రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు తనే ఎప్పుడైతే ధర నిర్ణయిస్తాడో అప్పుడే రైతు అభివృద్ధి చెంది బాగుపడతాడని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని ఉందెకోడ్ గ్రామ రైతు వేదికలో అమాలిక రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు నిర్వహించిన మొదటి వార్షిక సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని తమకు తామే శుద్ధిచేసి సీడుగా తయారుచేసి విక్రయించేందుకు, వాటిని ఉత్పత్తి చేసిన వాటికి ఒక బ్రాండ్ గా గుర్తింపు తేవడం కోసం ఈ కంపెనీ సహకరిస్తుందన్నారు. రైతు అభ్యున్నతి కోసం ఎక్కడైనా ఎప్పుడైనా తోడుగా ఉంటా అన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంతో రైతుల బాగు కోసం ఏర్పడి పనిచేస్తున్న ఉందెకోడ్ అమాలిక రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కంపెనీ వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్,అగ్రికల్చర్ ఏవో అఖిల రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి,ఇతర అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శరనప్ప,యన్ శ్రీనివాస్ రెడ్డి,వివేకవర్దన్ రెడ్డి, బీసం రవి సాగర్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బద్దిపల్లి రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు పి అశోక్ గౌడ్,అంజనేయ రెడ్డి, ఉందెకోడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండన్న ,నాగప్ప,ఉందెకోడ్, పాతర్చేడ్, జంగం రెడ్డిపల్లి, రాజ్ పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో..**




**చేర్యాల మే 14 (ప్రజాజ్యోతి):** కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద ప్రైవేటీకరణ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వ విధానాలపై కార్మికులందరూ పార్టీలకతీతంగా ఏకమై మే 20 వ తేదీ మంగళవారం రోజున జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. బుధవారం రోజున చేర్యాల స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రిక లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను హరించి వేస్తూ పని గంటల ను 8 నుండి 12 గంటలకు పెంచుతూ కనీస వేతనాల ను అమలు చేయకుండా వ్యవహరిస్తున్నదని, స్వతంత్రానికి ముందు వీరోచిత జరిగిన కార్మిక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 చట్టాలను పూర్తిగా మార్చివేసి నాలుగు కోడ్లుగా మార్చివేసి కార్మికుల కు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా ధర్నాలను చేయకుండా, కార్మికులు ఐక్యం కాకుండా చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర పన్నుతుందని మరియు రైతులకు గిట్టుబాటు ధర అమలు చేయకుండా విత్తనాల ఎరువుల పురుగుమందులపై సబ్సిడీలను ఎత్తివేసి కార్మికులను వ్యవసాయ కూలీలను, రైతులను అనేక రంగాల్లో పనిచేసిన పని చేస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ప్రైవేటీకరణ గ్లోబలైజేషన్ విధానాలను ముందుకు తెచ్చి కార్మికులను ఆకలి చావులకు ఎలాంటి భద్రత లేకుండా ఆకలి చావులకు గురయ్యే లా చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నకార్పొరేట్ ప్రైవేటీకరణ ప్రభావం వల్ల కార్మికుల ,రైతుల, వృత్తిదారుల కుటుంబాలు అప్పుల పాలై అనారోగ్యాల పాలై ఇబ్బందులను ఎదుర్కొంటూ వెట్టిచాకిరికి గురవుతున్నారని, ఉపాధి హామీ కూలీలకు సకాలంలో చేసిన పనులకు వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్లో నిధులను తగ్గిస్తున్నారనీ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు, కుటుంబానికి 200 పని దినాలను అమలు చేయాలని, ఈ డిమాండ్ల కార్మికుల హక్కుల సాధన కోసం అనేక సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేటు యజమాన్యాలకు ప్రతి ఏటా కోట్ల రూపాయలు రాయితీలుస్తూ దేశంలో ప్రజా సంపదను లాభాలలో నడుస్తున్న కంపెనీలను సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఈ విధానానికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ ఈ సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సమ్మెను జయప్రదం చేయడానికి తోడ్పాటును అందించాలని ఈ నెల 20న జరిగే ఈ సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండ కింది అరుణ్ కుమార్, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, బోయిని మల్లేశం, గొర్రె శ్రీనివాస్, ఇప్పకాయల శోభ, ఎండి ఎజాస్, దండ మైన భాస్కర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవ కమిటీ డైరెక్టర్లకు సన్మానం

**హుస్నాబాద్, మే 14 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటీని ఇటీవలే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం నియమించడం జరిగింది. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోనగిరి రజిత రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఉత్సవ కమిటీ డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పచ్చిమట్ల రాధా, పెరుమాండ్ల నర్సాగౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, సావుల వెంకటస్వామి, రాజిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగేశ్వర ఆలయంలో డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేటబీ( ప్రజా జ్యోతి) :** బిజెపి పార్టీకి చెందిన నాయకులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించేముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ హెచ్చరించారు. సిద్ధిపేటలో కోటిలింగేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంటే బిజెపి బీఆర్ఎస్ కు మింగుడు పడడం లేదని అన్నారు. అక్కసు ఈర్ష పెంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల పైన విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు అని అన్నారు. ఈటెల రాజేందర్ లేనిపోని వ్యాఖ్యలు చేస్తూ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారు అని అన్నారు. ఈటల రాజేందర్ దివాలా కోరు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి అని అన్నారు. మతం పేరిట బిజెపి రాజకీయం చేస్తున్నది అని ప్రజలను మోసం చేసేలా దేశం కోసం ధర్మం కోసం అంటూ కల్లబొల్లి మాటలు చెబుతుంది అని అన్నారు. మరోసారి జగ్గారెడ్డిని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శిస్తే సహించేది లేదు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న కుట్ర పూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు దేవులపల్లి యాదగిరి మార్గ సతీష్ గౌడ్ రజిని సన సలీం సాయి ప్రతాప్ వంశీ పాల్గొన్నారు



# తాండూర్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో జాప్యం ఎందుకు

**-ప్లాట్లు,భూముల బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి**

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్**

**తాండూర్ మే 14 ప్రజా జ్యోతి:** తాండూర్ బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఎందుకు నిర్లక్ష్యం జరుగుతుందని సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూరు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఇప్పటికే దశబ్ద కాలానికి పైన అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కూడ తీరు మారడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ విమర్శించారు. ప్లాట్లు భూములు కోల్పోయిన రైతులు, లబ్ధిదారులకు నష్టపరం చెల్లించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 19న తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిం చారు. తాండూరు పట్టణ శివారులో బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడం కోసం దశబ్ద కాలానికి క్రితం పేద ప్రజల నుంచి ప్రభుత్వం భూములు ప్లాట్ల స్థలలాను తీసుకుని ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు. భూములు ప్లాట్లు కోల్పోయిన రైతులకు



బహిరంగ మార్కెట్ ధరకు మూడంతలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ తాండూర్ లో బైపాస్ రోడ్డు నిర్మాణం లో మాత్రం నిర్లక్ష్యం చేస్తూ కోకాట్, అంతారం, చెంగోల్ తదితర గ్రామాల ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. భూ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి ఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ సాదిక్, సిపిఎం నాయకుడు బాలస్వామి ఉన్నారు.

# వృత్తి పనికి అనుమతి ఇప్పించాలని ఎంపీని కలిసిన వడ్డెరలు



**కొల్చారం మెదక్ (ప్రజాజ్యోతి):** వడ్డెర వృత్తి పనికి అనుమతి ఇప్పించాలని రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య ఆధ్వర్యంలో కొల్చారం మండలానికి చెందిన వడ్డెరలు బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ కొల్చారం లోని స్థానిక గుట్టపై తమ వృత్తిపనైన రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్న వడ్డెరలకు అధికారులు అభ్యంతరం తెలపడంతో ఉపాధి కోల్పోయి వలస బాట పట్టారని ఎంపీకి వివరించామన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా అటవీ శాఖ అధికారికి, జిల్లా కలెక్టర్ కు సైతం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షులు ఎత్తరి మారయ్య ,మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల దుర్గ సాయిలు, కొల్చారం మండల అధ్యక్షులు జరుపటి రాజు, శివరాత్రి శ్రీనివాస,దరంగుల మల్లయ్య, దండుగుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 14:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వడ్డే శేఖర్ అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న శివ్వంపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా,నేనున్నానని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,చేతులమీదుగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆపదలో ఉన్నట్లు తనకి తెలిస్తే తప్పకుండా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.నిరుపేద ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని తనకు తోచిన విధంగా సహాయం అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు.తెలిసిన వెంటనే ఆర్థిక సాయం అందజేసిన మహేష్ గుప్తాకు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# రిటైర్డ్ సేషన్ జడ్జి బలరాంకు ఆహ్వాన పత్రిక అందజేత

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 14:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో జూన్ 5వ తేదీన జరిగే శ్రీ దత్తాత్రేయ దత్తాత్రేయ మహారాజ్ స్వామి,శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని రిటైర్డ్ సేషన్ జడ్జి ప్రస్తుత రాష్ట్ర హైకోర్టు న్యాయవాది వి,బలరాంకు వారి నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసినట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జి,శివకుమార్ గౌడ్ తెలిపారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని దత్తాత్రేయ మహా రాజ్ స్వామి,శ్రీ శిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని కోరినట్లు చెప్పారు.సానుకూలంగా స్పందించిన రిటైర్డ్ స్టేషన్ జడ్జి వి,బలరాం కుటుంబ సమేతంగా వస్తానని చెప్పారని శివకుమార్ గౌడ్ తెలిపారు.